# 379.

"నా యొద్దకు రండి, నేను మీకు విశ్రాంతి కలుగజేతును" మత్తయి 11:28

పల్లవి:ఓ పాపి సంధించితివా - నీ పాప విమోచకుని

నీ పాపముల్ క్షమించి - నీ ప్రాణమునకు శాంతినొసగున్

1. బంధింపబడె ప్రభువైన యేసు - విడుదల జేయనిన్ను
   నిందను పొందెను - పొంద నీవానందము॥ఓ॥

2. క్రీస్తుయేసు నీ కొఱకేడ్చె - గెత్సేమనే వనములో
   వాత్సల్యముతో - నిన్నానందింపజేయ ॥ఓ॥

3. రక్షకుడు తీర్పుకై నిలిచె - అక్షయ జీవమీయ
   శిక్షను బొందె - నిన్నానందింపచేయ ॥ఓ॥

4. ప్రభువైన యేసు తట్టుచున్నాడు - నీ హృదయద్వారామున్
   అబ్బును శాంతి - తెరచిన హృదయమున్॥ఓ॥

5. జీవజలమిచ్చు ప్రభువైన యేసు - దప్పిగొనియున్న నీకు
   జీవితాంతము వరకు - దప్పిగొన వే మాత్రము ॥ఓ॥

6. రక్షణ దుర్గమున నిన్నుంచి - శత్రువును అణచివేసి
   దక్షిణ హస్తముతో - కప్పును నిన్నెపుడు॥ఓ॥

7. దేవుని స్వరము వినుడి నేడే - దైవపుత్రులౌదురు
   సేవించుడి క్రీస్తుని - జీవితములర్పించి॥ఓ॥